# మహానాడు సభ ఏర్పాటు పనులు శరవేగం

కమలాపురం మే 6 ప్రభాతవార్త

చింతకొమ్మదిన్నె మండలం పరిధిలోని పబ్బాపురం శివారులో సుమారు 140 ఎకరాల్లో నిర్వహించనున్న టీడీపీ మహానాడు సభ ఏర్పాటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇవాళ మూడో రోజూ ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సభా స్థలంలో పనులను పరిశీలించారు. జేసీబీలతో కంపచెట్ల తొలగింపు, డోజర్లతో గుంతలు, మిట్టల లెవలింగ్ తో పాటు కూలీలతో ముళ్ల కంపల ఏరివేత పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. పార్టీ నాయకులను సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.




# వైఎస్ఆర్-అన్నమయ్య



వార్త



బుధవారం 07 మే 2025


## సుగవాసి మృతి పట్ల జగన్ రాజు సంతాపం

రాజంపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ,ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు మృతి పట్ల తెదేపా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. పాలకొండరాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తీరని లోటు అన్నారు. రాయచోటి ఎమ్మెల్యేగా 4 సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ్రాయుడుకు రాయచోటి ప్రజలు, రాష్ట్ర నాయకులతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు. సుగవాసి మృతితో పార్టీ ఒక మంచి నేతను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు రాయచోటికి పల్లా శ్రీనివాసులు, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

రాయచోటి మే 6 ప్రభాతవార్త

నేడు ఉదయం 9 గంటలకు రవాణా,క్రీడలు,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో కలిసి రాయచోటి పట్టణంలో నీ మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతికి పార్టీ తరపున టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇతర రాష్ట్ర నాయకులుతో పాటు సంతాపం తెలియజేయున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం నుండి వెల్లడించడం జరిగింది.

# ఇక... సెలవు

**అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతి**

**రాయచోటి నియోజకవర్గం లో టిడిపికి తీరని లోటు**

**నివాళులు అర్పించిన పలువురు నాయకులు**



రాయచోటి మే 6 ప్రభాతవార్త

రాజకీయాల్లో విషాదం చోటుచేసుకుంది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రానాయుడు(78) కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. కాగా, గత కొంతకాలంగా ఆయన అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీలోని కడప జిల్లా రాయచోటిలో 1946 జులై 3న సుగవాసి పాలకొండ్రాయుడు జన్మించారు. తొలుత 1978లో రాయచోటి నియోజకవర్గం నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1983లో రెండో సారి అదే నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. టీడీపీలో చేరిన ఆయన 1984లో రాజంపేట లోక్సభనుంచి ఎంపీగా పోటీ చేశారు. ఇందులోనూ ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత సుగవాసి పాలకొండ్రాయుడు.. వరుసగా టీడీపీ తరఫున విజయం సాధించారు. ఆ తర్వాత సుగవాసి పాలకొండ్రాయుడు.. వరుసగా టీడీపీ తరఫున 1999, 2004లో మళ్లీ రాయచోటి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నారు సుగవాసి పాలకొండ్రాయుడు.. 1968లో వివాహం చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం ఆయన కుమారుడు ప్రసాద్ బాబు టీడీపీలో పనిచేస్తున్నారు. పాలకొండ్రానాయుడు 40ఏళ్ల టీడీపీలో యాక్టివ్ లీడర్ గా పనిచేశారు. ఆయన మృతిపై టీడీపీ నాయకులు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.






## విద్యార్థులను పోత్సహించటం అభినందనీయం

**సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్**




విద్యార్థినికి జ్ఞాపికను అందజేస్తున్న సబ్‌కలెక్టర్

మదనపల్లెక్రైం, మే 6 ప్రభాతవార్త :

విద్యలో రాణిస్తున్న విద్యార్థులను పోత్సహించటం అభినందనీయని మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ అన్నారు. మంగళవారం పదవ తరగతిలో రాణించిన కార్మికుల పిల్లలను నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పడుతున్న కష్టంను గుర్తించుకుని క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆదిశ విద్యాభ్యాసం చేస్తూ ఉన్నతశిఖరాలకు చేరుకోవాలన్నారు. కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి మంచిమార్కులతో మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలన్నారు. విద్యలో రాణిస్తున్న కార్మికుల పిల్లలను పోత్సహించటం కోసం వారికి ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు క్రిష్ణమూర్తి, అధ్యక్షురాలు పద్మావతమ్మ, కోశాధికారి కృష్ణపూజితలను వారు అభినందించారు. అనంతరం ప్రతిభచాటిన విద్యార్థులు తారక్, వినయ్‌కుమార్, గురుచరణ్, గణేష్, పల్లవి, లహరి, దినేష్, నవ్యతేజ, సాయితేజ, నలినిలకు జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబుబక్కర్‌సిద్దిక్, రేషన్‌డీలర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, బివైయస్ పునిత్, చంద్రమోహన్, చంద్రశేఖర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులా? రౌడీలా?

**నలుగురు విద్యార్థులపై బైండోవర్**

**మరో విద్యార్థి పై ఖిరౌడీ షీట్, ఎస్పీ ఆదేశం**



తాసిల్దార్ పీర్ మున్నీ ఎదుట బైండ్ వర్ కేసులో విద్యార్థులు

రాజంపేట అర్బన్, మే6 ప్రభాతవా ర్త

తల్లిదండ్రులు తమ బిడ్డలపై ఎన్నో ఆశలు పెంచుకుంటారు. ఉన్నత విద్యను చదువుతున్నారని ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షిస్తుంటారు. అయితే కొందరు పిల్లలు తమ తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను పట్టించుకోకుండా పోకిరిలుగా తయారవుతున్నారు. తల్లిదండ్రుల తమపై పెట్టుకున్న ఆశలను సమాధి చేస్తున్నారు. చదువుకునేందుకు వెళ్లినామనే విషయాన్ని మరిచి రౌడిల్లా ప్రవర్తిస్తున్నారు. ఎంతగా అంటే పోలీసులు హెచ్చరికలు జారీచేసినా విస్మరించి పదేపదే ఘర్షణలకు దిగుతూ చివరకు బైండోవర్ కేసులు నమోదు చేసే పరిస్థితి తెచ్చుకున్నారు. వివరాలలోకి వెళితే... రాజంపేట మండలం బోయినపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గత కొంతకాలంగా కొందరు విద్యార్థులు గ్రూపులుగా మారి ఘర్షణలకు దిగుతున్నారు. తామున్న హాస్టల్ల వద్ద వీధి రౌడీల్లా కట్టెలు పట్టుకుని కొట్టుకుంటున్నారు. పోలీసులు పలుమార్లు వార్నింగ్ ఇచ్చారు. అయినా వారి ప్రవర్తన మారలేదు. అటు కాలేజీ యాజమాన్యం ,అధ్యాపకులు సీరియస్గా హెచ్చరికలు జారీ చేశారు. అయినా మారలేదు. తమ విద్యా భవిష్యత్తు నాశనమవుతుందన్న కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మరోసారి కొట్టుకున్నారు. దీంతో విసిగిపోయిన పోలీసులు నలుగురు విద్యార్థులపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. మన్నూరు సిఐ కులాయప్ప ఆదేశాల మేరకు పోలీసులు మంగళవారం రాజంపేట తాసిల్దార్ పీర్ మున్నీ ఎదుట నలుగురు విద్యార్థులను బైండోవర్ కోసం ప్రవేశపెట్టారు. వారిలో కార్తీక్ అనే ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పై ఇప్పటికీ మూడు కేసులు నమోదు కావడంతో రౌడీషీట్ ఓపెన్ చేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు జారీ చేసేటట్లు సిఐ తెలిపారు. విద్యార్థులు ఇకనైనా మారాలని హితవు పలికారు. ఘర్షలకు దిగి పోలీసు కేసులతో బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు ఉంటున్న హాస్టల్ వద్దకు వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చినా మారకపోతే తాము ఏమి చేయాలని సిఐ ఆవేదన వ్యక్తం చేశారు.

## వీడు పిల్లాడు కాదు చిచ్చర పిడుగు

**పిల్లనగ్రోవి నాట్యంతో జనాలు ఫిదా.**

తంబళ్లపల్లె మే 5 ప్రభాతవార్త ః

బుడిబుడి నడకలు నేర్చుకునే స్థాయిలోనే ఓ చిన్నారి మన పూర్వీకుల సాంప్రదాయ పిల్లనగ్రోవి నృత్యంతో చిచ్చర పిడుగులా విజృంభిస్తూ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు. సోమవారం కొటాల దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బత్తిని గారి పల్లెకు చెందిన తిప్పినాయుడు కుమారుడు మల్లికార్జున నాయుడు (6) కుమార్ నాయుడు పిల్లనగ్రోవి బృందం తో పోటీపడి నృత్యం చేయడం కొటాల ప్రజలు ముక్కున వేలేసుకుని మంత్రముగ్దులై చూస్తూ ఉండిపోయారు. ఆ చిన్నారి పిల్లనగ్రోవి నృత్యానికి ఫిదా అయినా కొటాల గ్రామస్తులు దుశ్యాలువ, పూల మాలలతో సత్కరించి నగదు బహుమతి అందించారు. మన హైందవ సంస్కృతి మరుగున పడకుండా పురాతన కళలకు జీవం పోస్తున్న కళాకారులతోపాటు చిన్నారి మల్లికార్జున నాయుడును ప్రజలు ప్రశంసలతో కొనియాడారు.



## రోగులకు అన్ని రకాల సేవలు అందించేందుకు కృషి



జమ్మలమడుగు, మే 6, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రఫీక్ పాషా ఆధ్వర్యంలో నూతనంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. పేదలకు అవసరమయ్యే అన్ని రకాల వైద్య సేవలు బయట ప్రాంతాలకు, సిటీలకు వెళ్లకుండా వీలైనంత త్వరగా ఇక్కడే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోనా పురుషోత్తంరెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మంచూరుకు అభినందనలు తెలిపిన నాయకులు

బద్వేలు అర్బన్, మే 6, ప్రభాతవార్త :

ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణరెడ్డి కడపజిల్లా డీసీసీ బ్యాంక్ ఛైర్మన్‌గా నియమితులైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆయనను మంగళవారం స్థానిక కార్యాలయంలో టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కనమర్లపూటి ప్రసాద్, సీనియర్ న్యాయవాది పీవీఎన్.ప్రసాద్, రాగిమాను ప్రతాప్‌కుమార్, వడ్లపూటి నాగభూషణం, శింగంపల్లె శివయ్యస్వామి, మస్తాన్‌బాబు, దద్దం నాగార్జున, కొప్పర్తి రాదయ్యతో పాటు పలువురు నాయకులు కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచూరు అందించిన సేవలను టీడీపీ వారు గుర్తించి ఆయన ఈ పదవిని అందించడం మన ప్రాంతానికే గర్వకారణమని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌ల సాయం ద్వారా మరోసారి రుజువైందని, మంచూరు పదవితో అవగతమవుతోందని తెలిపారు. ఆయన బ్యాంక్ ఛైర్మన్‌గా తన సేవలను విస్రృత పరిచి అన్నదాతలను చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులరెడ్డి, సముద్రాల పుల్లయ్య, దాసా జయరాం, భూపాళం రాఘవ, బచ్చు సుధాకర్, నారాయణ, వెంకటసుబ్బయ్య, చెవుల క్రిష్ణమూర్తి, రిటైర్డ్ ఎంప్లాయ్ వెంకటేశ్వర్లుతోపాటు పలువురు నాయకులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## గాలివీటమ్మకు పట్టువస్త్రాల సమర్పణ

గాలివీడు, మే 6(ప్రభాతవార్త):

మండల కేంద్రంలో పవిత్ర కుషావతి నదీతీరాన వెలసిన గాలివీటి గంగమ్మకు వీరబల్లి వాస్తవ్యులు కీ.శే.గాలివీటి విశ్వనాథరెడ్డి వారి కుటుంబసభ్యులు, కుమార్తెలు, అల్లుళ్ల పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళవారం గేటు నుండి మేళతాళాలతో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా బస్టాండు మీదుగా పట్టువస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లె వాస్తవ్యులు మిట్టపల్లి వెంకటరమణారెడ్డి, డా.పుల్లారెడ్డి చెక్కభజనలు ఏర్పాటుచేయగా, పప్పిరెడ్డి భారతి, పప్పిరెడ్డి ఉమామహేశ్వరరెడ్డిలు భోజనవసతిని ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ఈ నెల 12, 13వ తేదీల్లో గాలివీటమ్మ తిరుణాలను అత్యంత వైభవోపేతంగా జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## టిడ్కో గృహాల పనులు పూర్తి చేయాలి

- త్వరలోనే లబ్ధిదారులకు ఇళ్లను అప్పగిస్తాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు, మే 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గూడెం చెరువు పంచాయతీలో ఉన్న టిడ్కో గృహాల సముదాయంలో లబ్ధిదారులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలతో వీలైనంత త్వరగా టిడ్కో గృహాలు అప్పజెప్పేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టిడ్కో గృహాల సముదాయాలను ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లబ్ధిదారులకు త్వరలోనే మంజూరైన అపార్ట్‌మెంట్‌ను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు నవనీశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.







మన రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే శ్రీ సుగువాసి పాలకొండ రాయుడు గారు మరణించారన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంటరీ అబ్జర్వర్ రెడ్డప్ప గారి రమేష్ రెడ్డి గారు పాలకొండ రాయుడు పార్థివ దేహాన్ని సందర్శించి ఆయన భౌతిక్యాయానికి ఘన నివాళి అర్పించి తన సంతాపాన్ని తెలియజేశారు. రమేష్ కుమార్ రెడ్డి గారి వెంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాల్గవ వార్డ్ కౌన్సిలర్ కొలిమి హరూన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సయ్యద్ షబ్బీర్, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సుగావాసి శ్యాం, మాజీ కో ఆప్షన్ జాఫర్ మరియు కొలిమి ఇనాముల్లా పాల్గొన్నారు.

## భారతదేశమంటే సర్వమతాల సమూహం



**జమ్మలమడుగు, మే 6, ప్రభాతవార్త:**
భారతదేశమంటే కేవలం ఒక్క మతం కాదని ఎన్నో రకాల కులాలు, మతాలు, వివిధ వర్గాల ప్రజలు కలిసి మెలసి ఒకే కుటుంబంలాగా జీవిస్తున్నారని ప్రతి ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా అన్నదమ్ముల్లా ప్రశాంత జీవనం గడపాలని జమ్మలమడుగు పట్టణంలోని ఆస్తాన యే గౌసియా పీఠాధిపతి సయ్యద్ షా బడే గౌస్ పీరా ఖాద్రి పేర్కొన్నారు. సోమవారం రాత్రి 9 గంటలకు స్థానిక పలగాడి సెంటర్‌లో పీఠాధిపతి ఆధ్వర్యంలో కుల మతాలకతీతంగా పలువురు వక్తలు, కవులు, రచయితలు, సంఘ సేవకులతో సర్వమత సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆస్తాన ఏ గౌసియా పీఠాధిపతి కుమారులు గురువులు సయ్యద్ షా తాహిర్ పీరాన్ ఖాద్రి, ప్రముఖ కవి, రచయిత సంఘ సేవకులు విద్వాన్ డా.ఎం.రామమునిరెడ్డి, ప్రొద్దుటూరు కవి, గాయకులు రామావదూత తిరుపేలు, కర్నూలు, రేడియో గాయకులు, వక్త, సమాజ సేవకులు రిటైర్డ్ హిందీ పండిట్ బికారీ సాహెబ్ సాహితీ సేవా సంస్థ వ్యవస్థాపకులు, రచయిత, ప్రిన్సిపల్ డా.పల్లా కృష్ణ, స్మార్త పండితులు గడియారం కల్యాణ్ శర్మ, గురువులు సయ్యద్ షా ఖాదర్ వలీ బాషా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు వివిధ ఉదాహరణలతో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**రాజుపాళెం,మే06,ప్రభాతవార్త.**
మండల పరిధిలోని వెంగళాయపల్లె గ్రామనికి చెందిన పామంచాల సుబ్బరాయుడు అనే వ్యక్తి 5వతేది నుండి కనిపించటం లేదని మంగళవారం అతని భార్య సుభాన్‌బి అనేమహిళ ఇచ్చిన పిర్యాదు మేకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ.కత్తి వెంకటరమణ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**పోరుమామిళ్ల రూరల్ , మే 06 ప్రభాతవార్త:**



పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డి పల్లెకు చెందిన లక్ష్మమ్మ అనే (51) మహిళ ఆమె కుటుంబం బద్వేల్ నుండి తిరిగి పోరుమామిళ్ల కు బైకు పై వస్తున్నా మార్గాంలో పట్టణ సమీపంలో ఉన్న ప్రభుత్వం డిగ్రీ కాలేజ్ వద్ద టిప్పర్ ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందిందని స్థానికులు సమాచారం మేరకు వివరాలల్లోకి వెళ్తే బద్వేల్ కోర్టు నుండి బైక్ పై ముగ్గురు వస్తుండగా ప్రమాదం లో ఇద్దరు సురక్షంగా బయట పడగా, ఒకరు మృతి చెందారని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఖాళీ జాగాల్లో పాగా...

**కురబలకోట, మే 6 ప్రభాతవార్త :**
కురబలకోట మండలంలో ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జాకు యత్నిస్తున్నారు. నాయకులు ఖాళీ జాగాలపై కన్నేస్తున్నారు. ఖాళీ జాగా చూసుకొని పాగా వెయ్యడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే కురబలకోట మండలంలోని వినాయక చేనేత నగర్‌లో సర్వేనెంబర్ 633/11లో ప్రభుత్వ భూమిని మదనపల్లె పట్టణానికి చెందిన నాయకులు కొందరు రెండు రోజుల క్రితం జేసిబితో ఐదు కుంటల స్థలాన్ని చదును చేశారు. విలువైన భూమి కబ్జా విషయాన్ని స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. రెవెన్యూ అధికారులు వచ్చి స్థలానికి సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఇది ప్రభుత్వ భూమి అని ఎవరికి ఇంటిపట్టాలు ఇవ్వలేదని నిర్ధారించారు. దీంతో జరుగుతున్న పనులను ఆపివేయించారు. రికార్డులు ఉంటే చూపాలని ఆదేశించారు. సదరు భూమిని స్వాదీనం చేసుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు తహాశీల్దార్ తపస్విని, ఆర్ఐ బాలసుబ్రమణ్యంలు తెలిపారు.

## తంబళ్లపల్లెకు 13 మైనార్టీ సబ్సిడీ రుణాలు

**తంబళ్లపల్లె మే 5 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలం లోని అర్హులైన మైనార్టీ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 13 మైనారిటీ సబ్సిడీ రుణాలు మంజూరు అయినట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తంబళ్లపల్లె ఇండియన్ బ్యాంక్ పరిధిలో నాలుగు యూనిట్లు కోసువారిపల్లి ఇండియన్ బ్యాంక్ పరిధిలో నాలుగు యూనిట్లు, తంబళ్లపల్లి ఎస్బిఐ బ్యాంకు పరిధిలో ఐదు యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు.1వ స్లాట్ లో తంబళ్లపల్లె ఇండియన్ బ్యాంక్ లో మూడు యూనిట్లలో ఒక్క యూనిట్కు రూ 3 లక్షలు, ఇందులో ప్రభుత్వ సబ్సిడీ రూ1.50 లక్షలు ,బ్యాంకు రుణం రూ 1.50 లక్షలు,కోసువారిపల్లె ఇండియన్ బ్యాంక్ లో 3 యూనిట్లకు యూనిట్కు రూ 3 లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ 1.50 లక్షలు,బ్యాంకు రుణం రూ 1.50 లక్షలు, తంబళ్లపల్లె ఎస్బిఐ లో 4 యూనిట్లు, యూనిట్కు ప్రభుత్వ సబ్సిడీ రూ2 లక్షలు బ్యాంకు రుణం రూ 2 లక్షలు, 2వ స్లాట్ లో తంబళ్లపల్లి ఇండియన్ బ్యాంక్ లో ఒక్క రుణానికి రూ 2.50 లక్షలు ,ప్రభుత్వ సబ్సిడీ రూ 1.25 లక్షలు, బ్యాంకు రుణం రూ 1.25 లక్షలు,కోసువారి పల్లి ఇండియన్ బ్యాంకు ఒక్క రుణానికి రూ 2.50 లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ రూ 1.25 లక్షలు, బ్యాంకు రుణం రూ 1.25 లక్షలు ,తంబళ్లపల్లె ఎస్బిఐ బ్యాంక్ ఒక్క రుణానికి రూ 4 లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ రూ 2 లక్షలు, బ్యాంకు రుణం రూ 2 లక్షలు, 3వ స్లాట్ లో తంబళ్లపల్లి ఎస్బిఐ బ్యాంక్ ఒక్క రుణానికి రూ 4 లక్షలు, ప్రభుత్వ సబ్సిడీ రూ2 లక్షలు, బ్యాంకు రుణం రూ 2 లక్షలు గా కేటాయింపులు జరిగాయని అర్హులైన లబ్ధిదారులు సంబంధిత బ్యాంకులలో ఖాతాదారులు గా ఉన్న లబ్ధిదారులు యూనిట్ల వివరాలు , సంబంధిత సర్టిఫికెట్ల వివరాల కోసం ఎంపీడీవో కార్యాలయ అధికారుల సూచనలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు చేయాలి

**ముద్దనూరు, మే 06, ప్రభాతవార్త:**



గర్భిణీలు ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు అయ్యే విధంగా ఆశా కార్యకర్తలు పని చేయాలని వైద్యాధికారులు శ్రీకాంత్, నాగార్జున అన్నారు. మంగళవారం నాడు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆశ నోడల్ అధికారి శోభకుమారి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు సుఖవంతమైన ప్రసవాలపై అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు వారికి సూచనలు సలహాలు అందివ్వాలని వివరించారు. అంగన్వాడి కేంద్రాలలోని బాలింతలకు, గర్భవతులకు, పిల్లలకు ఎప్పటికప్పుడు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి,కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, హెల్త్ సూపర్ వైజర్ శోభా కుమారి, స్టాఫ్ నర్స్ రమాదేవి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ ఓబులేష్ పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం

**నిమ్మనపల్లె, మే 6 ప్రభాతవార్త :**



నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు, వెంగంవారిపల్లె గ్రామ సచివాలయాలను మదనపల్లె డిఎల్‌పిఓ నాగరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనితీరు మార్చుకోవాలని మందలించారు. వీరి వెంట ఏఓ రమేష్ పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి.... ఎంపీపీ

**చాపాడు. మే 6. ప్రభాతవార్త..**



ఉద్యోగ జీవితంలో ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని మండల పరిషత్ అధ్యక్షుడు తెలిదేల లక్ష్మయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనం నందు మంగళవారం ఎంపీడీవో వీర కిషోర్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రాధాకృష్ణ వేణి పదోన్నతి పై వేముల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పై బదిలీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితోపాటు పలు శాఖల మండల స్థాయి అధికారులు ఈ ఓ పి ఆర్ డి ని పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో అన్ని శాఖల అధికారుల సమన్వయముతో మండల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాకుమారి, మైదుకూరు ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్, సిడిపిఓ సావిత్రమ్మ, వెలుగు ఏపీఎం శ్రీధర్, అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాలికల ఉజ్వల భవితకు కిషోరి వికాసం



**చిట్వేలి, మే 6, ప్రభాతవార్త:**
యుక్త వయసు బాలికల ఉజ్వల భవితకు కిషోరి వికాసం దోహదపడుతుందని ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు. మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కిషోరి వికాసం వేసవి శిబిరం రెండవ సెషన్ ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ కిశోరి బాలికల్లో జరిగే శారీరక,మానసిక మార్పులు స్వీయ రక్షణ, లైంగిక వేధింపులకు గురైనప్పుడు తీసుకోవలసిన సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు.మహిళా పోలీసు అమరావతి బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఆత్మరక్షణ మార్గాలు, హెల్ప్‌లైన్ నంబర్లు గురించి వివరించారు. ఏఎన్ఎం పద్మావతి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు రుతుక్రమం సమయంలో పాటించవలసిన పరిశుభ్రతను, ప్యాడ్స్ వినియోగం, పాత ఆచారాల పై అపోహలను గూర్చి వివరించారు.సూపర్వైజర్స్ వసుంధరమ్మ, విశాలాక్షి,సురేఖ రాణి బాలికలకు రుతుక్రమ సమయంలో తీసుకోవలసిన పోషకాహారాలపై అవగాహన కల్పించారు.పండ్లు,తృణధాన్యాలు, ఆకుకూరలు, మాంసం,గుడ్లు,పాలు,బెల్లం నువ్వులతో చేసిన పదార్థాల ఉపయోగం గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమ నిర్వహణపై బాలికలు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది సుధామణి తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులను గుర్తించి వారి నమోదు బాధ్యతను తీసుకోవాలి

**పీలేరు, మే 6 ప్రభాతవార్త :**



గర్భవతులను గుర్తించి వారి పేర్లు నమోదుతో పాటు వారికి పుట్టే బిడ్డకు ఏడాది వయస్సు వచ్చేవరకు వారి పర్యవేక్షణ బాధ్యత ఆశ, ఆరోగ్య సిబ్బందిపై ఉంటుందని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. మంగళవారం "ఆశడే" సందర్భంగా పీలేరు మండలం, రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి విధి నిర్వహణ అంశాలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే ఆశ కార్యకర్త ప్రతీ గర్భవతిని నమోదు చేసినప్పటి నుండి బిడ్డకు ఏడాది వయసు వచ్చే వరకు వారికి ఆరోగ్య స్దేవ అందిస్తూ వారి ఆరోగ్య సంరక్షణ కోసం పాటుపడాలని అన్నారు. ఈఆశ యాప్ ప్రతి ఒక్క ఆశ డౌన్లోడ్ చేసుకుని, అందులో ఆరోగ్య సేవలు నమోదు చేయాలని చెప్పారు. ప్రతి గర్భవతిని 12 వారలలోపు నమోదు చేసుకుని అన్ని సేవలను సకాలంలో అందించి, ఆర్.సి.హెచ్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ప్రమాదకర గర్భవతులను తొందరగా గుర్తించి వారిని సక్రమంగా ఫాలో అప్ చేసి తల్లి బిడ్డలను కాపాడాలని, ఎన్.సి.డి 3.0 సర్వే పెర్సెంటేజ్ ని పెంచాలని ఆదేశించారు. అలాగే అన్ని రకాల టీకాలను కచ్చితంగా యు.డబ్ల్యు.ఐ.ఎన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఈ నెలలో ఎండలు ఎక్కువగా ఉన్నందున వడ దెబ్బ నివారణ చర్యల గురించి ప్రజలుకు అవగాహన కల్పించి, ఓఆర్ఎస్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న, సిహెచ్ఓ జయలక్ష్మి, సూపర్వైసర్ రాజీమణి, ఆరోగ్యకార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తులకు ఆహ్వానం.

**చిట్వేలి, మే 6, ప్రభాతవార్త:**
మైనారిటీ వర్గాలైన ముస్లింలు,బౌద్ధులు, జైనులు,సిక్కులు మరియు పార్శికులు వారు సబ్సిడీతో కూడిన కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల ఎంపీడీవో మోహన్ తెలిపారు. మంగళవారం తాను మాట్లాడుతూ ఇందులో నాలుగు స్లాబులు ఉంటాయని,మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్ మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్ కూరగాయలు అమ్మకం,ఎలక్ట్రికల్ రిపైర్స్, సైకిల్ షాప్ మొదలగు పధకాలు ఏర్పాటు చేసుకొనుటకు లక్ష వరకు రుణం పొందవచ్చన్నారు. రెండవ స్లాబ్ క్రింద ఎ.సి. మరియు ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్,ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బాటరీ సర్వీసింగ్ మరియు సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్ మరియు సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు వర్కింగ్ కాపిటల్, ఫాషన్ డిజైన్,బ్యూటీ పార్లర్ మొదలగు పధకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.3.00 లక్షలు వరకు రుణ సదుపాయం పొందవచ్చన్నారు. మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం మరియు ఫాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ.5.00 లక్షల వరకు దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు మరియు ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ.8.00 లక్షల వరకు ఋణ సదుపాయం ఉంటుందన్నారు. అభ్యర్థుల వయసు 21 55 లోపు ఉండి,తెల్ల రేషన్ కార్డు కలిగి, గ్రామీణ ప్రాంతం వారికి లక్ష యాభై వేలు, పట్టణ ప్రాంతం వారికి 2 లక్షలు వార్షిక ఆదాయం ఉండాలని, మహిళలకు 33.3 శాతం కేటాయించడం జరుగుతుందని తెలిపారు.మే నెల 25 లోపు ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తు వివరాలను పొందుపరచాలని ఎంపీడీవో మోహన్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్మికుడు మృతి

**కలికిరి, మే 6, ప్రభాతవార్త:**
కలికిరి-మదనపల్లి రోడ్డు మార్గంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కలికిరి మేజర్ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు మహదేవ(37) మృతి చెందినట్లు కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు కలికిరి మేజర్ పంచాయతీ కార్యాలయంలో వెంకటేశ్వర పురం చెందిన మహదేవ గత కొద్ది సంవత్సరాలుగా పంచాయతీ కార్మికుడిగా పని చేస్తున్నాడు. సోమవారం ఇతను ట్రాక్టరులో విధులు నిర్వహిస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొనడంతో ట్రాక్టరుపై నుంచి కింద పడ్డాడు. దీంతో మహదేవకు తలకు బలమైన గాయాలు కావడంతో కలికిరి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించగా అక్కడ చికిత్స పొందుతు మహదేవ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతునికి భార్య లక్ష్మీ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. తమ కుటుంబాన్ని పోషిస్తున్న తన భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మహదేవ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కలికిరి మేజర్ పంచాయతీ దివంగత సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌రెడ్డి కుమారుడు రెడ్డివారి యోగేష్‌రెడ్డి కార్మికుని కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందించి అలాగే ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సహకారంతో కార్మికుని కుటుంబాన్ని ఆదుకుంటామని కార్మిక కుటుంబ సభ్యులకు యోగేష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తీర్చాలి

**ప్రొద్దుటూరు అర్బన్, మే 6 ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ విభాగంలో వనిచేస్తున్నటువంటి దాదాపు 65 నుంచి 70 మంది వరకు శానీటేషన్ వర్కర్లుగా పని చేస్తున్నారని వీరికి దాదాపు మూడు నెలలు వేతనాలు ఇవ్వలేదని మంగళవారం ప్రభుత్వ సూపర్నెంట్ డాక్టర్ శ్రీవల్లిని కలసి వినతి పత్రం ఇచ్చారు.మూడు నెలల వేతనాలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ దాదాపు కొంతమంది కార్మికులకు వారి అకౌంట్లో పడలేదని మెసేజ్ కూడా రావడం లేదని కార్మికుల విన్నవించుకున్నారు. మా పిఎఫ్,ఇఎస్ఐ సక్రమంగా కడుతున్న రాలేదనేది కూడా మాకు తెలియడం లేదని,కార్మికుల సమస్యలను దృష్టికి చేస్తున్నామన్నారు. ఎందులకు స్పందించిన సూపర్నెంట్ 10వ తేదీ లోపల నేను కూడా మీరు ఇచ్చినటువంటి వినతిపత్రం పైన పై అధికారులకు పంపిస్తానని అక్కడికి పంపినట్లుగా మళ్లీ మీకు ఒక రిసిప్ట్ కాపీ కూడా మీకు అందజేస్తానని నా పరిధిలో ఉండేదంతా కూడా నేను కచ్చితంగా ఫార్వర్డ్ చేస్తానని సూపర్నెంట్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సిఐటి నాయకులు, సూపర్నెంకి 10వ తేదీ లోపల జీతాలు ఇవ్వకపోతే 11వ తారీకు నుండి ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సిఐటి పట్టణ కార్యదర్శి విజయ్ కుమార్, గవర్నమెంట్ హాస్పిటల్ గౌరవ అధ్యక్షులు రాఘవేంద్ర, గవర్నమెంట్ హాస్పిటల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రత్నమ్మ,కళావతి కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

**వేంపల్లి: ఏప్రిల్ 06 (ప్రభాత వార్త):**



రాయలసీమ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం గండి ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించాలని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గండి దేవస్థానాన్ని మంగళవారం నాడు స్థానిక భాజపా నాయకులతో కలసి పరిశీలించారు. దేవస్థానం ఏసీజె వెంకటసుబ్బయ్య కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లానే ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ గండి వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం అని అన్నారు. గత ప్రభుత్వం 26 కోట్ల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదని అన్నారు. కనీసం ఇప్పటికైనా దేవస్థాన అధికారులు గండి ఆలయ పునర్నిర్మాణం పనులపై శ్రద్ధ పెట్టి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుస్మా , ఈశ్వర్ రెడ్డి, దొంతు సుమన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, నవీన్, ముద్ది శివ కుమార్, తిరుపాల్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, దశరథ, రాజా రెడ్డి, గంగిరెడ్డి, చరణ్, ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రసాద్, కోలా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో భవన కార్మికుడు ఆత్మహత్య

**మదనపల్లి క్రైమ్, మే 6 ప్రభాతవార్త.**
అప్పుల బాధతో భవన నిర్మాణ కార్మికుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 20 రోజులు అనంతరం ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. కుళ్ళిపోయిన స్థితిలో మృతదేహం ఉండడంతో పాటు, దుర్వాసన వెదజల్లడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెలుగు చూసింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దమండ్యం మండలం, చెరువుకింద పల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు చలపతి (38) భార్య గంగారాణి, ఇద్దరు పిల్లలతో కలిసి ఆరు నెలల క్రితం మదనపల్లె, నీరుగట్టువారిపల్లెకు వలస వచ్చాడు. ఇక్కడే అద్దె ఇంట్లో ఉంటూ భవన నిర్మాణ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. భార్య గంగారాణి హోటల్లో పని చేసేది. వీరికి ఇద్దరు పిల్లలు కాగా వారిని ప్రభుత్వ హాస్టల్లో చేర్పించి చదివించుకుంటున్నారు. ఇదిలా ఉండగా చలపతి అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. దీనికి తోడు మద్యం తాగే అలవాటు ఉండటంతో తరచూ ఇంట్లో భార్య భర్తల మధ్య గొడవలు జరిగేవి. దీంతో 20 రోజుల క్రితం ఇంట్లోంచి వెళ్లిపోయిన చలపతి కాట్లాటపల్లి రోడ్డులో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బయటకు వెళ్లిన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య గంగారాణి తమ స్వగ్రామం చెరువుకిందపల్లి లో, బంధువుల ఇళ్లల్లో, తెలిసిన వారి వద్ద ఇలా పలుచోట్ల గాలించారు. ఎక్కడ ఆచూకీ తెలవక పోవడంతో ఇంట్లో గొడవపడి ఎక్కడైనా దూరంగా పనికి వెళ్లిపోయింటాడని మిన్నుకుండిపోయారు. ఈ నేపథ్యంలో కట్లాటపల్లి రోడ్డు వద్దని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ కళా వెంకటరమణ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అతని జేబులో ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా మేస్త్రి రమణ ద్వారా మృతుడి ఆచూకీ తెలుసుకున్నారు.

## 9న మండల సర్వసభ్య సమావేశం

**కలికిరి, మే 6, ప్రభాతవార్త:**
కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 9వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు.

## డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పించాలి

**వేంపల్లె :మే 06:(ప్రభాత వార్త)**
తమ ఇళ్ల ప్రాంతాల్లో శుభ్రతతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా.పృథ్వీకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆ పిహెచ్సి కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పృథ్వీకుమార్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా రక్తపూతల టార్గెట్ ని ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చేయాలన్నారు. ప్రతి, బుధ, శని వారాల్లో రక్త పూతలు ల్యాబ్ కి అందజేయాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఆయా సచివాలయం పరిధిలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టాలని కోరారు. దోమల పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫక్రుద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రతిభ కనపరచిన విద్యార్థులకు పురస్కారాలు

### కురవంక సర్పంచ్ చలపతి, ఎంఈఓ ప్రభాకర్‌లు



జ్ఞాపికలను అందచేస్తున్న పసుపులేటి చలపతి

**మదనపల్లె, మే 6 ప్రభాతవార్త :**
కార్మికుల కుటుంబాల్లో విద్యాకుసుమాలు వికసించడం సంతోషంగా ఉందని మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం స్థానిక బేబీవెల్‌కంహోమ్‌లో నవజీవన్ వేల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందజేశారు. నవజీవన్ వేల్ఫేర్ సొసైటి జి.క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్‌లో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులు తేజశ్విని, చాయాక్రిష్ణ, మౌనిక, ఆయేషా కార్మిక కుటుంబంలోని వచ్చినవారని, అదే విధంగా పదవ తరగతిలో తారక్; వినయ్‌కుమార్, గురుచరణ్, గణేష్, పల్లవి, లహరి, దినేష్, నవ్యతేజ, సాయితేజ, నళినిలకు జ్ఞాపికలు, బ్యాగ్, నోట్‌బుక్స్, పెన్నులు, డిక్షనరీలు అందజేశారు. మంచి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ పునిత్, అబూబక్కర్‌సిద్దిక్, మౌళాళి, సొసైటి అధ్యక్షురాలు పద్మావతమ్మ, కోశాదికారి పూజిత, చంద్రమోహన్, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప లీగల్, మే 6, ప్రభాతవార్త:**



ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. సి.యామిని, సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎన్ . బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాల సందర్భంగా న్యాయ సేవాసదన్ నందు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులకు, ఉద్యోగి-యజమాని సమస్యలు, ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసంఘటిత కార్మికుల/వ్యవసాయ కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయం, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 మొదలకు అంశాలపై అవగాహన కల్పించారు. 1వ తేదీ నుంచి 5 వరకు జిల్లా వ్యాప్తంగా 46 అవగాహన కార్యక్రమాలు జరిగాయన్నారు. 1648 అసంఘటిత కార్మికులు లబ్ధి పొందారని 203 ఈశ్రమ కార్డులను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. తద్వారా అసంఘటిత కార్మికులకు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ కడప, రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ కడప, ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా కడప, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, కడప మేనేజర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎడ్యుకేషనల్ ఆఫీసర్, మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న ఎన్నారై..

**సుండుపల్లి, మే06, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం కురవపల్లె కు చెందిన దేవపట్ల సుబ్బారెడ్డి కుమారుడు సతీష్ కుమార్ రెడ్డి ఎన్నారై గా అమెరికాలో స్థిరపడ్డాడు. సొంత ఊరు మీద ప్రేమతో మల్లికార్జున స్వామి ఆలయ ప్రహరీ గోడ కు 3 లక్షలు, 6 వేలు, 648 మూడు లక్షల ఆరు వేల ఆరువందలు నలబై ఎనిమిది రూపాయలు తొగురుపల్లి బహుదానది ఒడ్డున వెలసిన మల్లికార్జున స్వామి ప్రహరీ గోడ నిర్మాణ నిమిత్తం ఇచ్చి తన దాతృత్వం చాటుకున్నాడు. ఈ మొత్తాన్ని ఆలయ డెవలప్మెంట్ కమిటీ అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నార కమిటీ సభ్యులు తెలియజేశారు.

## నంది వాహనంపై బ్రహ్మం గారు

**బ్రహ్మంగారి మఠం: మే 06 ప్రభాతవార్త :**



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 332 వ ఆరాధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా రెండవ రోజు నందివాహనం పైన గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు భక్తులకు దర్శనమిచ్చారు ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవలతో,అభిషేక పూజలతో కుంకుమార్చనతో విశేషమైనటువంటి పూజా కార్యక్రమాలతో ప్రారంభం కాక వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ ప్రత్యేక విద్యుత్ అలంకారాలతో ప్రత్యేక ఆకర్షణ చేయగా వేసవిని దృష్టిలో ఉంచుకొని కలువ పందిళ్లను ప్రత్యేక వసతులను ఏర్పాటు చేశారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో దువ్వూరు కోలాటం బృందంచే కోలాటక కార్యక్రమాన్ని అనంతరం పాల రామాంజనేయులు భాగవతవారిచే హరికథ కాలక్షేపాన్ని ఏర్పాటు చేశారు ఉదయకాలం నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటుచేసి భక్తులకు దర్శనా భాగ్యాన్ని కల్పించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైనటువంటి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హనుమంతునికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, మే 6 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి వైశాఖమాస విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అభిషేకం, ఆకుపూజ, సిందూరం అర్చన,ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా తుమ్మలపెంట సురేష్‌బాబు సతీమణి జయప్రదాదేవి, ముచ్చర్ల సుధాకర్‌రావు సతీమణి సుజాతమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అబయాంజనేయ స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని స్కూటరిస్టు మృతి

రాజంపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త

రాజంపేట మండలం ఊటుకూరు గ్రామం వద్ద మలుపులో కారు ఢీకొనడంతో స్కూటర్పై వెళ్తున్న శ్రీనివాసరాజు ( 45) అక్కడికక్కడే మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో కారు వేగంగా వచ్చి ఢీకొన్నట్టు తెలిసింది. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సుగవాసి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే మదన్ సంతాపం

రాజంపేట అర్బన్, మే6 ప్రభాతవార్త

రాజంపేట మాజీ ఎంపీ , రాయచోటి మాజీ శాసనసభ్యుడు సుగవాసి పాలకొండ రాయుడు మరణం పట్ల రాజంపేట మాజీ ఎమ్మెల్యే కసిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా సేవకునిగా ,రాజకీయ దురంధరునిగా రాయచోటి నియోజకవర్గంపై సుగవాసి తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో సుగవాసి తనకు ఎనలేని సహకారం అందించారని పేర్కొన్నారు. సమకాలిన రాజకీయాల్లో సుగవాసి ఈ తరం నేతలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన మరణం తనను కలిచివేసిందన్నారు. తమ మధ్య మంచి స్నేహబంధం ఉండేదన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మదన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ హౌసింగ్ గృహాలను పూర్తి చేయాలి

పీలేరు, మే 6 ప్రభాతవార్త :



లబ్ధిదారులతో మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని ఎన్టీఆర్ కాలనీ, ముడుపుల వేములలో విస్తృతంగా పర్యటించి పెండింగ్లో ఉన్న హౌసింగ్ ఇండ్లను జూన్ 1వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్టీలకు రూ.70000, ఎస్సీ బీసీలకు రూ.50 వేల రూపాయలు అదనంగా నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తుంది. పీలేరు మండలంలో 434 గృహాలను పూర్తి చేయాలని అధికారులను అన్నమయ్య గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివయ్య ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డి ఈ రమణయ్య, మండలంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు కు ఘన నివాళి

సుండుపల్లె, మే06, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎం కె ఆర్ జూనియర్ కళాశాల ఆవరణంలో స్వర్గీయ మిన్నంరెడ్డి శివారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఆవరణలో రాయచోటి ఎమ్మెల్యే పాలకొండ రాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి పల్లం చందు, మండల అధ్యక్షులు తిరుపాల్ నాయక్,లు మాట్లాడుతూ 1978 లో జనతా పార్టీ ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేసి తొలి ప్రయత్నం లో ఎమ్మెల్యే గా,1983 లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా,1984 లో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ ఎంపీ గా, 1999 లో మూడవ సారి ఎమ్మెల్యే గా,2004 ఎన్నికలలో ఎమ్మెల్యే గా రాయచోటి నియోజకవర్గం లో తనదైన శైలి లో క్రియాశీలక రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన రాజకీయ దురందరుడని ప్రజా నాయకుడు, బలిజ జాతి ఆణిముత్యం,సుగవాసి పాలకొండరాయుడు ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని పార్థిస్తూ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు గోపాల్ ,కర్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్నంశెట్టి వెంకటరమణ, రెడ్డయ్య రాజు, ఆరిఫ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రుణాలకు 10లోగా ధరఖాస్తు చేసుకోవాలి

దువ్వూరు, మే 06, ప్రభాతవార్త:

దువ్వూరు మండలంలోని ఎస్సీ కులాల వారికి 17యూనిట్లు మంజూరు అయ్యాయని వాటి కొరకు ఈనెల 10వ తేదీ లోగా ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. ఒక్కొక్క యూనిట్ 3లక్షల నుంచి 8లక్షల వరకు ఉందని యూనిట్లో 10శాతం లబ్దిదారుని వాటా ఉంటుందన్నారు. మిగతా వాటిలో బ్యాంక్ రుణం, సబ్సిడి కలిగి ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని దువ్వూరు ఆంధ్ర ప్రగతి బ్యాంక్కి 7, కానగూదూరుకు 2, గుడిపాడుకు 1, భారతీయ స్టేట్ బ్యాంక్ దువ్వూరుకు 4, చింతకుంట యూనియన్ బ్యాంక్కు 3యూనిట్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఆయా బ్యాంక్ల పరిధిలోని ఎస్సీ లబ్దిదారులు ఆన్లైన్లో తమ ధరఖాస్తులను వాటికి సంబంధించి ఫారాలను అందజేయాలని పేర్కొన్నారు.

## చౌక బియ్యం స్థావరాలపై విజిలెన్స్ ఆరా

దువ్వూరు, మే 06, ప్రభాతవార్త:

మండలంలోని చౌక బియ్యం నిల్వలపై మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పలు ప్రాంతాలలో ఆరా తీశారు. అనుమానం ఉన్న చోటల్లా అక్కడికి వెల్లి తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రమైన దువ్వూరులో 2గృహాలను పరిశీలించగా అక్కడ చౌక బియ్యం లేవు. అలాగే పలు గ్రామీణ ప్రాంతాల్లో కూడ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అలాగే చౌక దుకాణాలు తనిఖీ చేసేందుకు వెళ్లగా దుకాణపు డీలర్లు అందుబాటులో లేనట్లు తెలిసింది. ఏది ఏమైనా ఇటీవల కాలంలో అక్రమ బియ్యం నిల్వలపై అధికారుల దాడులు ఎక్కువ కావడంతో బియ్యం వ్యాపారం స్థబ్దుగా ఉంది.

## మిట్స్ విద్యార్థుల ప్రతిభ

కురబలకోట మే 6 ప్రభాత వార్త

మదనపల్లె సమీపంలో ని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లి కళాశాల నందు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న వై యుగంధర్ రెడ్డి, కే రేవతి, ఎస్.ఎం అబ్దుల్ రజాక్, సి. మనోహర్, ఎం. చరణ్ సాయి నాయుడు బళ్లారి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంట్, బళ్లారి కళాశాలలో జరిగిన అంతర్జాతీయ ।నినిని సాంకేతిక సదస్సులో “10 యూనిట్ పవర్ ఉత్పత్తి వ్యవస్థలో ఖర్చు మరియు ఉద్గారాలను గరిష్టంగా తగ్గించడంపై విండ్స్ ఎనర్జీ ఇంటిగ్రేషన్తో వివిధ ఆప్టిమైజేషన్ సాంకేతికతల ఉపయోగం“ అనే అంశంపై పరిశోధనకు గాను పరిశోధన పత్రం ప్రచురణకు అర్హత పొందింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలియజేశారు. ఇప్పటి పారిశ్రామిక యుగంలో పునరుత్పాదక ఇంధన వనరుల సమర్థవంతమైన వినియోగం అత్యంత అవసరంగా మారింది అని, ఈ నేపథ్యంలో, విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థల్లో ఖర్చును తగ్గించడం, ఉద్గారాలను నియంత్రించడం మరియు విందు శక్తిని సమర్థవంతంగా సమీకరించడం లక్ష్యంగా తీసుకుని 10 యూనిట్ల పవర్ జనరేషన్ వ్యవస్థపై సమగ్ర అధ్యయనం నిర్వహించబడింది. ఈ అధ్యయనంలో ఫైర్ప్లై ఆల్గోరిథం, జన్యు ఆల్గోరిథం, పార్టికల్ స్వామ్ ఆప్టిమైజేషన్ వంటి ఆధునిక ఆప్టిమైజేషన్ పద్ధతులు వినియోగించబడ్డాయి. విందు శక్తి అనేది స్థిరత్వం లేని వనరు అయినప్పటికీ, ఈ సాంకేతికతల ద్వారా దాన్ని విద్యుత్ గ్రిడ్లో సమర్థవంతంగా ఇంటిగ్రేట్ చేయగలిగారు. ఫలితంగా, విద్యుత్ ఉత్పత్తిలో ఖర్చు గణనీయంగా తగ్గించడమేకాక, కార్బన్ డై ఆక్సైడ్ వంటి హానికరమైన ఉద్గారాల ఉత్పత్తి తగ్గింది అని విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. పరిశోధనకు సహకరించిన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కే రేవతి మరియు విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అభినందనలు తెలియజేసారు.



## నకిలీ డీ ఫారాలు సృష్టించిన వారిపైన చర్యలు తీసుకోవాలి...

ఖాజీపేట, మే 06, ప్రభాతవార్త:



నకిలీ డీ ఫారాలు సృష్టించి తద్వారా ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం అడ్డుకుంటున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు పుల్లూరు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు మాలవాడలో ప్రజలతో మమేకమై తిరుగాడిన వానర మృతి తర్వాత వానర స్మృత్యార్థం ప్రజలు వానరాన్ని సమాధి చేసి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పర్వదినాన ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. వృషభరాజములకు బండలాగుడు పోటీలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సంధర్భంగా గ్రామస్థులు అందరూ వానర సమాధి దగ్గర ఆంజనేయ స్వామి గుడి కట్టుకోవాలని నిర్ణయించుకొని గత నెలలో నిర్మాణానికి పూజలు నిర్వహించారు. గ్రామస్థులు అందరూ కలిసి గుడిని నిర్మించుకుంటుంటే బద్వేల్కు చెందిన మహిళ గుడి నిర్మాణం అడ్డుకుంటూ ఈ స్థలం నేను వ్యక్తి దగ్గర కొన్నానని గుడి నిర్మాణం ఆపాలని అడుగడుగునా ఆటంకం తల పెడుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు మహిళ భర్త ఈమే భర్త కడపలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఓ ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఒక ప్రభుత్వ ఉద్యోగి భార్యగా ఉన్న ఈమెకు ప్రభుత్వ స్థలం ఇవ్వడం ఏ విధంగా న్యాయమని గ్రామ ప్రజలు వాపోతున్నారు. సదరు మహిళకు 12/2/2004వ తేదిన సర్వేనెంబర్ 301, 305, 304 ఫ్లాట్ నెంబర్ 11 మూడు సెంట్లు స్థలం నకిలీ డీ ఫారం సృష్టించి బద్వేల్కు చెందిన సంఘం మహిళకి విక్రమించిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సదరు డీ ఫారాన్ని ఖాజీపేట ఎమ్మార్వోను ఒరిజినల్ డిఫారమా లేక డూప్లికేట్ డి ఫారమా అని ఎమ్మార్వోని వివరణ కోరగా నకిలీ డీ ఫారం అని తేల్చి జన్యునస్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. సంబంధిత మండల అధికారులు మరియు ఉన్నత అధికారులు విచారణ జరిపి సదరు నకిలీ డీ ఫారంను సృష్టించిన మహిళపైన మరియు ఆమె దగ్గర కొని ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంను అడ్డుకుంటున్న సంఘం మహిళపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పుల్లూరు గ్రామ ప్రజలు కడపలోని కలెక్టర్కు ఫిర్యాదు చేశామని తెలిపారు.

## గొప్ప తత్వవేత్త సంఘసంస్కర్త బ్రహ్మంగారు

బ్రహ్మంగారిమఠం, మే 6 ప్రభాతవార్త :



జగద్గురు భూత, భవిష్యత్తు వర్తమాన, కాలజ్ఞాన రచనలతో జనులను జాగృతి పరచిన శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి తెలుగువారందరికి వారసత్వ ఆస్తి లాంటి వారని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం బ్రహ్మంగారి 332వ ఆరాధనోత్సవంలో పాల్గొన్నారు.శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారిని ప్రత్యేక పూజల తో దర్శించుకోవ డం జరిగింది. అనంతరం మఠం ప్రాంగణంలో తిరిగి భక్తుల నడిగి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారు గొప్ప సంఘ సంస్కర్త, భవిష్యత్ దార్శ నికుడు అన్నారు. నోస్టర్ డామ్ కంటే ముందుగానే భవిష్యత్తులో జరగబోయే కొన్ని పరిణామాలను స్పష్టంగా చెప్పిన వ్యక్తి కాలజ్ఞాని మాత్రమే అన్నారు.400 వందల సంవత్సరాల క్రితమే మత సామ రస్యాన్ని,కుల సామరస్యాన్ని ప్రభోదించి ఆచరించిన గొప్ప సంఘ సంస్కర్త బ్రహ్మంగారు.దూదేకుల కులానికి చెందిన సిద్ధయ్యను శిష్యుడిగా స్వీకరించాడు. చండాలుడైన కక్కయ్యను శిష్యుడిగా స్వీకరించాడు. మహిళా సాధికారితకు ఆనాడే పెద్దపీట వేశాడుఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు అమర్నాథరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాటం

తొండూరు మే 6 (ప్రభాతవార్త)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న MLHP/ CHO లు వారి హక్కుల కోసం ప్రభుత్వం తో పోరాడటం హర్శించదగ్గ విషయం . కానీ ఈ సందర్భంగా వారు వైద్యాధికారుల సేవలను మరియు తివిలీ లను, సూపర్వైజర్ సిబ్బందికి చదువురాదని, చదువు రాని వారికి వేల రూపాయలు జీతాలుగా చెల్లిస్తుందని అంత జీతాలు వారికి అవసరం లేదని అవమాన పరచడం, డిపార్ట్మెంట్ లో పని అంత వారే చేస్తున్నట్లు ప్రచారము చేసుకోవడం విచారకరం ఈ సందర్భంగా సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి వారి నిరసన / వ్యతిరేకత తెలియ చేసారు. ఈ కార్య క్రమం నకు తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండ్లికట్ల మల్లయ్య పాల్గొని డిపార్ట్మెంట్ లో 30 సంవత్సరాల పైన అనుభవమున్న సూపర్ వైజర్లు. సీనియర్ ANM లను అవమాన కరంగా మాట్లాడటం క్షమించరాని నేరమని, ఆ విధంగా వేరే కేడర్ అందించే సేవలను కించపరచడం తగదని, గతంలో ఏమి సౌకర్యాలు లేని కాలం లో స్మాల్ పాక్స్ వ్యాధి ,పోలియో మహమ్మారిని దేశం నుండి తరిమి వేసి, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం వంద శాతం అమలుకు కృషి చేసి, మలేరియా మహమ్మారి నీ అంత్య దశకి తీసుకువచ్చి, వంద శాతం ఆసుపత్రి ప్రసవాలు అమలుకు కృషి చేసి, నిత్యం ప్రజలతో ఉండి. కరోనా కబంధ హస్తాల నుండి ప్రజలని కాపాడి.ప్రాణ త్యాగాలు చేసి, వ్యాధుల నిర్మూలన కొరకు,నిరంతరం ప్రజా ఆరోగ్యము అభివృద్ధి కొరకు నిరంతరం కృషి సల్పుతున్న సిబ్బందిని అవమాన పరచడం ఆక్షేపనీయం, క్షమించరాని విషయమని తెలియచేసారు. వీరి చర్యలు ఇదే విధంగా కొనసాగితే, మాటలు అదుపులో ఉంచుకొనపోతే భవిష్యత్ లో సరైన మూల్యం చెల్లించవలసి వస్తున్నదని తెలియచేసారు. తర్వాత సిబ్బంది అందరూ కలిసి వైద్యాధికారి డాక్టర్ ఆరిఫుల్లాకి వినతి పత్రం సమర్పించారు.

## రాజంపేటలో మున్సిపల్ కార్మికుల నిరసన

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేటలో మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు రెండో రోజు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రాంతాలలో జనాభా అధికమైన ప్రాంతాలలో కార్మికులను ఎక్కువగా నియమించాలని, 60 సంవత్సరాల దాటిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగ కల్పించాలని, అలాగే ఈఎస్ఐ ఇంతవరకు అమలు కాకపోవడం చాలా దారుణం అని ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ ప్రతినిధులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజంపేట ప్రాంతంలో కార్మికుల వేధింపులు గురికాకుండా తక్కువ కార్మికులతో పన్ను చేయించడం చాలా బాధాకర విషయం అన్నారు. ఇప్పటికైనా జనాభాను దృష్టిలో పెట్టుకొని ఎంతమంది కార్మికులు కావాలని అధికారులు సిద్ధం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలు రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ, రవిశంకర్ పండు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ చంద్ర మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన మంత్రి

రాయచోటి, మే 6ప్రభాత వార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ చంద్ర మృతి పట్ల రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ చంద్ర విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుకు గురై మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. డ్రైవర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే మంగళవారం తెల్లవారుజామున రాజంపేటలో ఆర్టీసీ బస్సు 05:40 కి బయలుదేరి, రాయచోటి కి 07:40 కి రావడం జరిగింది. తరువాత డ్రైవర్, కండక్టర్ ఇద్దరు కలిసి టిఫిన్ చేసి కొద్దిసేపు ఆర్టీసీ బస్టాండ్ లో కూర్చోవడం జరిగింది.ఉదయం 8:10 గంటలకు తిరిగి రాజంపేటకు బస్సు బయలుదేరాల్సి ఉండగా కూర్చొని ఉన్న డ్రైవర్ చంద్ర అప్పటికప్పుడే గుండెపోటు వచ్చి బస్టాండ్ లో ఉన్న ఆర్వో ప్లాంట్ దగ్గర కింద పడిపోవడం జరిగింది. వెంటనే ఆర్టీసీ సిబ్బంది డ్రైవర్ చంద్ర ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చంద్ర అప్పుడే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఆర్టిసి సిబ్బంది తెలిపారు.

## ఆదర్శనాయకుడు పాలకొండ్రాయుడు



రాయచోటి మే 6 ప్రభాతవార్త

ఆదర్శనాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి అన్నారు. పాలకొండ్రాయుడు పార్థివ దేహాన్ని మోహన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. వారి మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులును పరామర్శించారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఎంఎల్ఏగా, ఒక పర్యాయం ఎంపీగా పనిచేసిన పాలకొండ్రాయుడు మృతి తీరనిలోటన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సు కే పాటుపడ్డారని, ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారని మోహన్ రెడ్డి తెలిపారు. జెడ్పిటిసి మాసన వెంకట రమణ, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్,మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి,కో ఆప్షన్ అయ్యవారురెడ్డి, తిరుపాల్ నాయుడు, సయ్యద్ అమీర్, సుద్దమల్ల జనార్ధన్ రెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, ఎంపిటీసీ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ సగినాల శివ శంకర్, రాజబాబు, రామచంద్రా రెడ్డి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## నేడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

ఒంటిమిట్ట మే 06( ప్రభాతవార్త)

07వ తేది బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు సోమిశెట్టి. మనోహర్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో ఏలేశ్వరం. బాలు స్వామి అమ్మవారికి విశేషంగా 108 కళశాలతో అభిషేకము, పంచామృత అభిషేకము, వస్త్రాలంకరణ నిర్వహించి ఆలయానికి వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తెలియజేశాడు. ఇందులో ప్రత్యేకంగా గ్రామంలోని వైశ్య కన్యకలు, మహిళలను మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొని వచ్చి వారి ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా 108 కళశాలతో వాసవి కన్యకా పరమేశ్వరి మాత మూలవిరాటుకు స్నపన కార్యక్రమాలు నిర్వహించడం వేడుకగా ఉంటుందన్నారు. అమ్మవారి అభిషేకాల అనంతరం అష్టోత్తర సహస్ర నామావళి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు మహా నివేదన, మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంకాలం గ్రామంలో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశాడు. కావున గ్రామ ప్రజలే కాకుండా మండల ప్రజలందరూ ఆలయం వద్దకు వచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాలను భక్తితో తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి గ్రామోత్సవాన్ని విజయవంతం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలియజేశాడు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే

రామసముద్రం మే 6 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో మంగళవారం ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 11 రకాల వ్యాధులకు ఇచ్చే టీకాల గురించి, హై రిస్క్ గర్భిణీలను గుర్తించి, వారిని ఆసుపత్రి ప్రసవాలకు ప్రోత్సహించడం, వారిని తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించాలని, ప్రతి ఆశా వారికి కేటాయించిన ఈ ఆశా యాప్ ద్వారా, గర్భిణీ సేవలు, ప్రసవానంతర సేవలు, నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశం లో డాక్టర్ ప్రత్యూష సిబ్బంది, ఎ ఎన్ ఎం లు, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్ పంపిణీ

రామసముద్రం మే 6 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎం సచివాలయ సిబ్బంది ద్వారా ఎన్ ఆర్ఈజీఎస్ లో పనిచేసే వేతన కార్మికులకు, అలాగే అవసరమైనటువంటి ప్రజలకు అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయమని సిబ్బందికి ఎంపిడిఓ భానుప్రసాద్ తెలియజేసారు. 6, 7, 8 తేదీలలో అన్ని గ్రామ పంచాయతీల ప్రజలందరికీ ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున గ్రామంలోని ప్రజలు అందరూ వేసవిలో వడదెబ్బకు గురైనపుడు వెంటనే ఎలెక్ట్రోలైట్స్ వున్న ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ద్రావణం రూపములో తాగించి వారి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలని ప్రజలకు తెలుపడమైనది. ఉపాధి హామీ పనికి వెళ్ళే కార్మికులు ఈ వేసవి కాలము మీతో పాటుగా ఓఆర్ఎస్ పాకెట్స్ పని ప్రదేశము కు తీసుకువెళ్లాలని తెలయజేశారు.

## గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

ఎడ్యుకేషన్ మే 6 ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, సీడాప్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కడప శిక్షణా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్టు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీడీయూజీకేవై పథకం ద్వారా జూనియర్ సాఫ్ట్వేర్ వెబ్ డెవలపర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కంప్యూటర్ హార్డ్వేర్ అండ్ నెట్వర్కింగ్, బ్యూటీ థెరపీ కోర్సులలో నాలుగు నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శిక్షణా కాలంలో ఉచిత భోజనం, వసతి, కంప్యూటర్ నైపుణ్యాలు, స్పోకెన్ ఇంగ్లిష్, లైఫ్ స్కిల్స్ శిక్షణ కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రభుత్వం గుర్తించిన సర్టిఫికెట్ తోపాటు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హతకు అనుగుణంగా కోర్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ పేద కుటుంబాల యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు https://niharskill.com/enroll/ లింక్ ద్వారా వెంటనే నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 9063082227, 9966448807 నెంబర్లను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడుకి ఘనంగా నివాళి



రాయచోటి మే 6 ప్రభాతవార్త

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు ప్రేరణగా నిలిచిన రాయచోటి పెద్దాయన, శ్రీ సుగవాసి పాలకొండ్రాయుడు ఈ రోజు స్వర్గస్థులైన వార్త మమ్మల్ని తీవ్రంగా బాధించిందని కళాశాల చైర్మన్ శ్రీ కే. పి. వి. సుబ్బయ్య తెలిపారు. వారు కళాశాల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ యువతకు నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీ సాయి విద్యా సంస్థలు కట్టుబడి ఉన్నాయని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో భగవంతుడు ఆదరణ మరియు ధైర్యాన్ని ప్రసాదించాలని అందరూ మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సంతాప సభలో డా. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బాలాజీ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కొద్ది సమయం మోనం పాటించి, శ్రీ పాలకొండ్రాయుడు సేవలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

## చలో విజయవాడ

### 8న సీసీఎల్ఏ కార్యాలయం ముందు రైతులు ధర్నా

మదనపల్లె, మే 6 ప్రభాతవార్త :



విజయవాడకు బయలుదేరిన నిర్వాసిత రైతులు

ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ 8న విజయవాడలోని సిసిఎల్ఏ కార్యాలయం ముందు ధర్నాకు నిర్వాసిత రైతులు బయలుదేరారు. మదనపల్లె నుంచి విజయవాడ వెళ్ళే రైలులో మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అన్నమయ్య జిల్లాలోని కురబలకోట మండలనంలో ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించతలపెట్టి బి.కొత్తకోట మండలంలో కోటావూరు గ్రామం కురబలకోట మండలంలోని కురబలకోట, ముదివేడు, పిచ్చాలవాండ్లపల్లె రెవెన్యూ గ్రామాల పరిధిలో 765.1235ఎకరాల భూమిని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతంగా తీసుకొందన్నారు. దిగువపీ తివారిపల్లె, కొత్తపల్లె, చౌటకుంటపల్లి, దిన్నిమీదపల్లె గ్రామాలు పూర్తిగా మునిగిపోతున్నా పునరావాసం, నష్టపరిహారం చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సిపిఎం ఆధ్వర్యంలో పోరాడి రూ.107.46 కోట్లు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ.5లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత రైతులు రాజేష్, శ్రీనివాసులు, గంగరాజు, రెడ్డప్ప, లక్ష్మిదేవి, రమణమ్మ, గణేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మే 8న చిట్వేలి గంగమ్మ జాతర.

చిట్వేలి మే 6 ప్రభాతవార్త

చిట్వేలి గ్రామంలో మే 8వ తేదీ అనగా గురువారం గంగమ్మ జాతరను నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ సభ్యులు తెలియపరిచారు.ప్రధాన విధులను విద్యుత్ దీపాలతో గొప్పగా అలంకరించారు. సోమవారం రాత్రి దేవతా మూర్తికి బలిచ్చే దున్నపోతుకు పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి జాతర పెద్దలు జాతర పనులను ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్ట చర్యలను చేపట్టింది.

## మౌలాకాపహాడ్ గంధం మహోత్సవానికి విచ్చేయండి

మదనపల్లె, మే 6 ప్రభాతవార్త :



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

తంబళ్ళపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం మండలం కలిచెర్లలోని మౌలాకాపహాడ్ ఉరుసు మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా మదనపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్అహ్మద్కు ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. మంగళవారం వైకాపా పార్టీ కార్యాలయంకు విచ్చేసి నిస్సార్అహ్మద్కు ఆహ్వానం పలికారు. ఈనెల 8న గంధం, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కడప దర్గా పీఠాధిపతి సయ్యద్అరిఫుల్లాన సాహెబ్హుస్సేనీ ఆధ్వర్యంలో జరిగే గంధం మహోత్సవానికి నిస్సార్తో పాటు మదనపల్లె మున్సిపల్ ఛైర్పర్సన్ మనూజారెడ్డిలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం తూట్లు

### మున్సిపల్ ఛైర్పర్సన్ మనూజారెడ్డి ఆరోపణ

మదనపల్లె, మే 6 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్పర్సన్

మహిళా సాధికారితకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని వైసిపి కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ ఛైర్పర్సన్ మనూజానరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్ల సమావేశంలో ఛైర్పర్సన్ మాట్లాడుతూ మహిళలకు కుట్టుమిషన్ల పేరుతో కోట్లాది రుపాయలు దండుకోవడానికి కూటమి ప్రభత్వం సిద్దమైందన్నారు. బిసిల పేరు చెప్పి వందల కోట్లు రుపాయలు భారీ స్కామ్కు పాల్పడుతోందన్నారు. బిసి లబ్దిదారులకు కుట్టుమిషన్, శిక్షణ అయ్యే ఖర్చు రూ.7300లు అయతే లక్షమందికి రూ.73 కోట్లు అవుతాయన్నారు.మొత్తం అంచనా రూ.230కోట్లుకు పెంచారని విమర్శించారు. గత జగనన్న ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాదాన్యత ఇచ్చి నేరుగా వారికే సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడడం జరిగిందని గుర్తు చేశారు. ఈ పథకాన్ని సొంత ప్రయోజనాల కోసం, అయినవారికి అప్పగించి మహిళా లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి బీరంగి రేవతి, మున్సిపల్ విభాగం కార్యదర్శి నాగమణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేరీ, శ్యామల, అపర్ణలు పాల్గొన్నారు.

## రక్షణకోసం పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

మదనపల్లెక్రైం, మే 6 ప్రభాతవార్త :



ప్రేమించి పెళ్లిచేసుకున్న ఓ ప్రేమజంట రక్షణ కోసం మంగళవారం మదనపల్లె డిఎస్పీని ఆశ్రయించారు. తంబళ్లపల్లి మండలం దండువారిపల్లికి చెందిన లేట్ వెంకటరమణ కుమారుడు సుదర్శన్ (30) బెంగళూరులో స్టాఫ్ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. సోమల మండలం గట్టువారిపల్లి పంచాయితీ గురికానివారిపల్లికి చెందిన మహేశ్వర కుమార్తె చైత్ర (19) బి.ఫామ్సీ పూర్తి చేసింది. గత ఏడాది డిసెంబర్ నెలలో సుదర్శన్ పెళ్లిచూపుల కోసం చైత్ర వాళ్లఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో ఇరుకుటుంబాలు పెళ్లి అంగీకారం తెలిపారు. అయితే కొంతకాలం తరువాత చైత్ర కుటుంబసభ్యులు సుదర్శన్తో పెళ్లి వద్దనుకొని మరోక సంబంధం కోసం ప్రయత్నాలు చేస్తుండగా చైత్ర సోమవారం ఇంట్లోనుంచి వెళ్లిపోయి పుంగనూరు పట్టణంలోని శివాలయంలో సుదర్శన్ను వివాహం చేసుకుంది. అనంతరం తమ కుటుంబసభ్యుల నుంచి రక్షణ కల్పించాలంటూ మదనపల్లె డిఎస్పీని ఆశ్రయించింది.

## అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాజంపేట అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. మార్చి 30, 31తేదీల్లో చెన్నైలోని సెయింట్ జోసెఫ్ ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇన్నోవేషన్స్ ఇన్ మెటీరియల్స్ సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ అనే అంతర్జాతీయ సదస్సులో వీరు పాల్గొన్నారు. అండ్ ఇమేజ్ ఇన్క్రిప్షన్ ఆల్గోరిథం బై యూజింగ్ సెక్యూర్ కీ జనరేషన్ టెక్నిక్స్ అనే శోధనా పత్రాన్ని సమర్పించిన ఈ బృందం యు జి విద్యార్థుల విభాగంలో "బెస్ట్ పేపర్ ప్రెజెంటేషన్ అవార్డు" పొందడంలో ఘన విజయం సాధించారు. సమావేశంలో సమర్పించబడిన మొత్తం 226 పత్రాలలో, వీరి పత్రం అత్యుత్తమంగా ఎంపిక కావడం విశేషం. విజేతలుగా నిలిచిన ఈ బృంద సభ్యులు గి. దామోదర్, ఎం. గిఫ్ట్, వై. బ్రహ్మ తేజవాణి అచారి, బాషా కాగా, వీరికి మార్గదర్శకురాలిగా సి. రియాజ్ బాను, అసోసియేట్ ప్రొఫెసర్ ఉండటం గర్వకారణం. ఈ ఘనతను పురస్కరించుకొని అన్నమాచార్య విద్యార్థులకు అవార్డులు మరియు ప్రశంసా పత్రాలు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ ఎం. సుబ్బారావులు విజేతలను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, వారి భవిష్యత్తు విజయానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

## సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదు




బద్వేల్ అర్బన్, మే 6, ప్రభాతవార్త

మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బద్వేలు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్బంగా యూనియన్ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలంలో ఇచ్చిన వాగ్దానాలకు జీవోలు జారీ చేయకపోగా, ప్రస్తుతం ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనుకోవడం దుర్మార్గమని, అటువంటి చర్యలను విరమించుకొని కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపాలిటీలో చెత్త తరలించే వాహనాలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి వాహనాలపై పని చేస్తున్న కార్మికుల ప్రాణాలను కాపాడాలని, వాహనాలకు ఇన్సూరెన్సులు పూర్తిస్థాయిలో చేయాలని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని, కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, యూనియన్ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నాగరపు సత్యరాజు, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్,పద్మిశెట్టి రామయ్య,పి.పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసంతో బాలిక భవిష్యత్తుకు పునాది



లక్కిరెడ్డిపల్లి : మే 06 ప్రభాత వార్త

కిశోరి వికాసంలో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని పి.డి. గొర్ల ఉమాదేవి పేర్కొన్నారు. కిశోరి వికాసం వేసవి క్యాలెండర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ సభా భవనంలో ఆమె సీడీపీవో పద్మావతి, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఉమాదేవి మాట్లాడుతూ పిల్లలు ఉపయోగించాల్సిన సానిటరీ పాడ్స్ చాలా రకాలు మార్కెట్లో దొరుకుతున్నాయని, వాటిల్లో కాటన్ క్లాత్ లు వాడుతున్న వారు వాటిని శుభ్రంగా ఉతికి ఎండలో ఆరబెట్టి పూర్తిగా ఆరిన తర్వాత మాత్రమే వాడాలని అలాగే వాటిని ఒకటి లేదా రెండు సార్లు కంటే ఎక్కువ వాడకపోవడం మంచిదన్నారు. అనంతరం సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ సానిటరీ ప్యాడ్స్ ప్రతి నాలుగు గంటలకు లేదా ఆరు గంటలకు మార్చుకోవాలని , అలాగే తీసేసిన ప్యాడ్స్ ను మడిచి డస్ట్ బిన్ లో వేయాలి , లేదంటే కాల్చివేయాలన్నారు. ప్యాడ్స్ మార్చుకున్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కిశోర్ బాలికల సమయంలో వస్తున్నటువంటి మార్పులలో సందేహాలు ఉన్నా ఇంట్లో పెద్దలను కానీ దగ్గరలో ఉన్న ఏ.ఎన్. ఎం. ని కానీ సంప్రదించాలన్నారు. ప్రతీ తల్లిదండ్రులు ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండితేనే పెళ్లిళ్ల చేయాలి కానీ బాల్య వివాహాలు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.డి.గొర్ల ఉమాదేవి , సీడీపీవో పద్మావతి , సుపర్వైజర్లు , అంగన్వాడీలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో సీతాదేవి జయంతి వేడుకలు

ఒంటిమిట్ట మే 06( ప్రభాతవార్త)



ఆంధ్ర భద్రాచలం ఏకశిర నగరం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బుధవారం సీతాదేవి జయంతి సందర్భంగా టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేకువ జామున శ్రీ సీతారామ లక్ష్మణ మూలవరులకు, ఉత్సవ వరులకు పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. నూతన వస్త్రాలు, రకరకాల పుష్పాలతో ఆభరణాలతో చక్కగా అలంకరించి శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను మధ్యమంటపంపై ఆసీనులను గావించారు. ముందుగా పర్యవేక్షకులు మధ్య మండపాన్ని శోభాయమానంగా అలంకరించారు. అనంతరం అర్చకులు అమ్మవారికి మల్లెపూలతో వాసంతిత పూజ, అష్టోత్తర సహస్రనామ కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించి మహా నివేదన, మంగళ హారతి భక్తుల దర్శనం నిర్వహించారు. సెలవు దినాలు కావడం చేత పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయానికి తరలివచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆనందభరితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామయ్య కీర్తనలతో మార్మోగింది. అనంతరం భక్తులు టీటీడీ నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సోలార్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

- జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్



గాలివీడు, మే 6(ప్రభాతవార్త):

తూముకుంట సోలార్ నిర్వాసితులకు సముచిత న్యాయం చేస్తామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనంలో ఆర్డీఓ శ్రీనివాసులుతో కలిసి తూముకుంట సోలార్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 మెగావాట్ల అదనపు సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూసేకరణలో భాగంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. అంతేకాక భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు వారి కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, అర్హులైన వారికి అసైన్‌మెంట్‌లో భూమి ఇప్పించేలా కృషి చేస్తామని వారు రైతులకు హామీ ఇచ్చారు. ఆరుగాలం పంటలు పండే పచ్చటి వ్యవసాయ భూములను తీసుకుంటున్న ప్రభుత్వం మేరకు ఎకరాకు రూ.6 లక్షలు చెల్లించాలని రైతులు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రభుత్వం గణన ప్రకారం ఎకరాకు రూ.3.30 లక్షలు మాత్రమే ఇవ్వగలమన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎకరాకు రూ.3.60 లక్షలకు పెంచి ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. అంతేకాక హెచ్‌పీసీఎల్ లాంటి సంస్థలు వస్తే గ్రామాల్లో ఉన్న యువతకు ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయని స్పష్టం చేశారు. సేకరించిన భూమిలో 16 మందికి చెందిన 57 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా, డీకేటీ పట్టాలు కలిగిన 61 ఎకరాల భూమి 16 మంది రైతులదిగా గుర్తించినట్లు వారు తెలిపారు. అంతకు మునుపు జేసీ తూముకుంట ప్రకాష్‌నగర్‌కాలనీలో సోలార్ ప్లాంట్‌ను రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం వెలిగల్లు పార్కులో మరుగుదొడ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సోలార్ డీఈ శివశంకర్‌నాయుడు, తహసీల్దార్ భాగ్యలత, ఆర్ఐ బాలాజీ, సోలార్ రైతులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 నాటికి స్వచ్ఛ కమలాపురం నియోజకవర్గం

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



పెండ్లిమర్రి మే 06 ప్రభాతవార్త

అక్టోబర్ 2 తేదీ నాటికి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గం మొత్తం స్వచ్ఛ కమలాపురం గా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చింతకొమ్మదిన్నె మండలం కోలుములపల్లె పంచాయతీ ఎన్టీపీసీ మద్దిమడుగు నర్సరీ ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డ్ లో బయో రిమిడియేషన్ లెగసీ వేస్ట్ రిక్లమేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగతంలో భారీగా పేరుకుపోయిన చెత్తను తొలగించకుండా వైసీపీ ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. దీంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలకు విష జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలి తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసమే కమలాపురం కార్పొరేషన్ పరిధిలో నాలుగు లక్షల టన్నుల చెత్తను ప్రాసెస్ చేయనున్నట్లు తెలిపారు. పేపర్లు, కవర్లు, ప్లాస్టిక్, ఇనుమును వేరు చేసి వాటి దస్తునుగుంతలుపూడ్చివేతకు ఉపయోగిస్తామన్నారు. వచ్చే అక్టోబర్ 2న గాంధీ జయంతి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసి స్వచ్ఛ కమలాపురం కలను సాకారం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికీ అందేలా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ హబీబ్ భాష

పీలేరు మే 6 ప్రభాతవార్త :

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి పౌరుడికీ అందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందని సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయితీ కార్యాలయ సమావేశ భవనంలో 5వ వార్డు సచివాలయ సిబ్బందితో సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, ఈఓ గురు మోహన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు గ్రామ పంచాయితీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందించే బాధ్యత సచివాలయ సిబ్బందే అని అన్నారు. ఇటీవల తలెత్తుతున్న సైబర్ మోసాలపై గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉందని చెప్పారు. ప్రజల వ్యక్తిగత సమాచార విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులకు స్పందించకూడదని సూచించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు ఆబిద్, మలికార్జున రెడ్డి, విక్టరీ వెంకట్రటణా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సాంబశివ రెడ్డి, నాగభూషణం, కాలేషా, సచిన్ (ఖాదర్), పరమేష్, 5వ సచివాలయ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్, సంక్షేమ సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



బద్వేల్ అర్బన్, మే 6, ప్రభాతవార్త

రెడ్డి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో రెండవ చలివేంద్రాన్ని మైదుకూరు రోడ్డులోని బ్యాంకుల సముదాయం ఎదురుగా శ్రీ సుదర్శన్ టైల్స్ మరియు గ్రానైట్ దగ్గర జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద రెడ్డి సహకారంతో చల్లని మంచి నీళ్ల తో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, బోడపాటి రామసుబ్బారెడ్డి, వంకెల చిన్న పోల్ రెడ్డి ,నేలటూరు సుబ్బారెడ్డి, కొండా వెంకటరామిరెడ్డి, మలుపు దినపత్రిక ఎండి రఘురాం రెడ్డి, ఈగ యద్దారెడ్డి, రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు గంగసాని సాంబశివారెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగసాని వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారులు బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి,కత్తెరపల్లె శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి చవ్వ వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. దాహన్ని తీర్చేందుకు వ్యాపారస్తులకు, ప్రయాణికులకు సేవలు అందించడం సంతోషకరమన్నారు.

## కొటాలలో వైభవంగా విగ్రహాల ప్రతిష్ట ఉత్సవం.

తంబళ్లపల్లె మే 5 ప్రభాతవార్త ః



మండలం కొటాల పంచాయతీ పరసతోపు సమీపంలోని శ్రీ షిరిడి సాయి ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కొటాలకు చెందిన ఆలయ ధర్మకర్త ఆలూరి మంజునాథ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతోంది. సోమవారం గ్రామంలో మహాశివుడు, పార్వతి, విగ్నేశ్వరుడు, నందీశ్వరుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలను కొటాల పురవీధులలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. పూర్వం మా పెద్దలు నిర్మించిన పురాతన విరూపాక్షమ్మ ఆలయం తోపాటు నేడు ఈ దేవత విగ్రహాల ప్రాణ ప్రతిష్ట చేసే అదృష్టం నాకు తక్కడం పూర్వజన్మ సుకృతంగా మంజునాథ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా విగ్రహాలకు ధర్మకర్త మంజునాథ స్వామి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. ఈ విగ్రహాలను నేడు గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి రేపు విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ ఊరేగింపులో బత్తిని గారి పల్లెకు చెందిన కుమార్ నాయుడు బృందం చేసిన పిల్లనగ్రోవి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా భక్తులు కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీరు, చల్లని పానీయాలు, భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చంద్రకళ, స్టోర్ డీలర్ నరసింహులు, ముంతల సుధాకర్, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## కొర్రపాడులో కిషోరవాకాసం కార్యక్రమం



కిశోరబాలికల వికాస కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రాజుపాళెం,మే06 ,ప్రభాతవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో మంగళవారం 4వ అంగన్‌వాడి కేంద్రం పరిధిలో మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖల ఆద్వర్యంలో కిషోరబాలికలకు అవగాహన కల్పించుటకు కిషోరవికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల కౌమారదశలో కలిగే శారీరకమార్పులు, వారిలోకలిగే భయం తీసుకోవలసిన జాగ్రత్తలు,కావలసిన పోష్టికాహారం పంపిణీ, రక్తహీనత రాకుండా జాగ్రత్తలు పాటించటం తోపాటు వారికోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు వాటివినియోగం వంటిఅంశాలపైన ప్రజలకు బాలికలకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామాంజనమ్మ, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సిహెచ్ఓ సుభాషిని,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరత్నమ్మ,ఏఎన్ఎం మరియమ్మ,మహిళా పోలీసు గౌసియా మరియు అంగన్‌వాడి కార్యకర్తలు పద్మావతి, అనురాధ, సౌజన్య, సుభాసిణి, నూర్జహాన్, చంద్రావతి తదితరులు ఆడపిల్లలను బ్రతకనిద్దాం, ఆడపిల్లలను చదివిద్దాం అని నినాధాలతో ర్యాలీ నిర్వహించారు.

## మానవత్వానికి మారుపేరు మంచూరు సూర్యనారాయణరెడ్డి



బద్వేలు అర్బన్, మే 6, ప్రభాతవార్త :

ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణరెడ్డి బద్వేలు ప్రాంతంలో వారు అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కడపజిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ప్రకటించడంసంతోషకరమని తుమ్మలపెంట సురేష్‌బాబు, తులసి వెంకట శివనారాయణ, నిమ్మకాయల శ్రీరాములరెడ్డి, మెంటా వెంకట నాగేంద్ర, వి.వి.రమణ తో పాటు పలువురు అన్నారు. మంగళవారం సాయంత్రం కడపజిల్లాడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మంచూరు సూర్యనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతోసత్కరించి స్వీటు తినిపించి పలువురు వారి సేవలను అభినందించారు. ఈ సందర్బంగా తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివనారాయణ, నిమ్మకాయల శ్రీరాములరెడ్డిలు మాట్లాడుతూ అట్లూరు మండలం, వేమలూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణరెడ్డి ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి అనేక రాష్ట్రాలలో కాంట్రాక్టర్‌గా క్వాలిటీ వర్క్‌లు చేస్తూ బద్వేలు ప్రాంతంలో అనేకమంది కాంట్రాక్టర్లను దగ్గరకు తీసుకుని ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించి తాను ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న వ్యక్తిగా మంచూరు సూర్యనారాయణరెడ్డి పేరు పొందారన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో బద్వేలు మున్సిపాలిటీ అట్లూరు మండలం అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తూ పలువురు ప్రజలఆదరాభిమానాలు పొందారన్నారు. అలాగే టీడీపీ పార్టీలో వారు అందించిన సేవలను గుర్తించి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి సహకారంతో కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ పదవిని పొందడం అభినందనీయమన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి కాంట్రాక్టర్‌గా, పొలిటికల్‌గా దినదినాభివృద్ధిలో ఎంత ఎదిగినాఒదిగి ఉండే నైజం కలిగిన సూర్యనారాయణరెడ్డి పలువురిని ప్రేమ, ఆప్యాయతలతో పలకరిస్తూ నియోజకవర్గంలో తమకంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం ఎంతైనా గర్వకారణమంటూ శాలువా పూలమాలలో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఆయన రాబోయే రోజులలో మరిన్ని ఉన్నత పదవులుఅలంకరించి ప్రజలకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసుల రెడ్డి,శివసాయి ఈవెంట్స్ సాయి, అమ్మ సెల్‌పాయింటు బండారు సురేష్‌బాబుతో పాటు పలువరు అట్లూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బంగారు చిలుక

బద్వేలు అర్బన్, మే 6, ప్రభాతవార్త :





శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరికి ఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, మరియు కమిటి సభ్యులు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట దనలక్ష్మి పలువురు దాతల సహకారంతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బంగారు చిలుకను తయారు చేయించారు. మంగళవారం ప్రొద్దుటూరు బుసెట్టి రామ్మోహన్ చేతుల మీదుగా పలువురు కమిటి చేతులమీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవిమాత అమ్మవారికి బంగారు చిలుకను అందించడం శుభపరిణామమన్నారు. నేడు వాసవిమాత అమ్మవారి జయంతిని పురస్కరించుకుని నూతనంగా తయారు చేయించిన చిలుకను సమర్పించడం జరుగుతుందని ఇందుకు సహకరించిన దాతలకు అమ్మవారి కరుణకటాక్షాలు ఉండాలని వారు ఆకాంక్షించారు. అలాగే వాసవిమాత జయంతిని పురస్కరించుకుని మంగళవారం సుబ్రమణ్య శర్మ ఆధ్వర్యంలో పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, పలువురి చేతుల మీదుగా వడిబ్యియ్యం వల్లింపు చేపట్టారు. అనంతరం ప్రత్యేక ఉభయ దాతలైన ఎస్ఆర్ఎన్‌బి కళ్యాణమండపం యజమాని రాచపూడి దిలీప్ గుప్తా, సతీమణి హైమావతిలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## ఎన్టీఆర్ గృహాల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానం

- తహసీల్దార్ మహేశ్వరీభాయ్

కలికిరి, మే 6, ప్రభాతవార్త:



మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో అర్హులైన నిరుపేదలకు ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు కలికిరి మండలం తహసీల్దార్ మహేశ్వరీభాయ్ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు గ్రామాలలోని ఇళ్లులేని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహ పథకం కింద మంజూరు చేసేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అదే విధంగా ఆయా సచివాలయాలలో లబ్ధిదారులు ఇళ్లు మంజూరుకు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే వీఆర్వోల ద్వారా పంచాయతీలలోని గ్రామాల్లో లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నేడే కలికిరికి మాజీ సీఎం కిరణ్ రాక

కలికిరి, మే 6, ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కలికిరి మండలానికి వస్తున్నట్లు మాజీ సీఎం కార్యదర్శి కృష్ణప్ప తెలిపారు. బుధవారం సాయంత్రం బెంగళూరు నుంచి మదనపల్లెకు చేరుకొని మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుసేన్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎల్లుట్ల గ్రామానికి వెళ్లి అక్కడ కొన్ని కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అలాగే రాయచోటికి మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళి అర్పిస్తారన్నారు. అనంతరం కలికిరికి చేరుకుంటారని సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి పీఏ కృష్ణప్ప తెలిపారు. బీజేపీ నాయకులు మాజీ సీఎం పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.




















